క్లుప్తంగా

సమైక్యతకు వన సమారాధనలు నిదర్శనం



శివకోడులో అంబేడ్కర్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే రాపాక

రాజోలు: కార్తిక వన సమారాధనలు సమైక్యతకు నిదర్శనమని రాజోలు ఎమ్మెల్యే రాపాక వరప్రసాదరావు అన్నారు. సోమవారం శివకోడులో షెడ్యూల్డ్ కులాల సమాఖ్య ఆధ్వర్యంలో కార్తిక వన సమారాధన కార్యక్రమం జరిగింది. ఎమ్మెల్యే రాపాక వరప్రసాదరావు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ చిత్రపటానికి ఆయన పూలమాల వేసి, నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ దళితుల సంక్షేమానికి ప్రభుత్వం ఎంతో కృషి చేస్తోందన్నారు. సర్పంచ్ నక్కా రామారావు, ఎంపీటీసీలు చెల్లింగి లక్ష్మీఈశ్వరి, కొపనాతి కృష్ణకుమారి, మాజీ ఎంపీటీసీ కోన ఆనందరాజు, పార్టీ మండల ప్రధాన కార్యదర్శి మట్టా ఏడుకొండలు తదితరులు పాల్గొన్నారు.

గర్భిణులకు ప్రత్యేక వైద్య సేవలు

పి.గన్నవరం: పీఎం సురక్షిత మాతృత్వ అభియాన్‌లో భాగంగా సోమవారం స్థానిక సీహెచ్‌సీలో 39 మంది గర్భిణులకు వైద్య సేవలందించారు. ఉచితంగా మందులు పంపిణీ చేశారు. వై.కొత్తపల్లికి చెందిన వేణి ఫౌండేషన్ చైర్మన్ నల్లా గంగా ఈశ్వరరావు ఆధ్వర్యంలో గర్భిణులకు పౌష్టికాహారం అందజేశారు. ఎంపీపీ గనిశెట్టి నాగలక్ష్మి, ఆస్పత్రి సూపరింటెండెంట్ పి.కోటేశ్వరరావు, డాక్టర్ అప్పారి సూర్యనారాయణ, డాక్టర్ రాఘవేంద్రరావు, హెచ్ఎస్ జి.అనంతలక్ష్మి, నల్లా పెదకాపు, నల్లా రాధాకృష్ణ, కొర్లపాటి రాజేష్, సూరిబాబు, ఆకాశం చిట్టిబాబు తదితరులు పాల్గొన్నారు.

న్యాయవాదుల నిరసన

రాజోలు: ఆంధ్రప్రదేశ్ భూమి హక్కు చట్టాన్ని రద్దు చేయాలని రాజోలు బార్ అసోసియేషన్ న్యాయవాదులు సోమవారం నిరసన వ్యక్తం చేశారు. ఈ చట్టం కారణంగా భూ యజమానులు తీవ్రంగా నష్టపోతారన్నారు. రాజోలు బార్ అసోసియేషన్ అధ్యక్షుడు కోట సుధాకర్, ప్రధాన కార్యదర్శి కొక్కెరగడ్డ శేషగిరిరావు, న్యాయవాదులు పాల్గొన్నారు.

క్రీడలతో మానసికోల్లాసం



ఆడుదాం ఆంధ్రా కిట్లను అందజేస్తున్న ఎమ్మెల్యే చిట్టిబాబు

అయినవిల్లి: క్రీడలు మానసికోల్లాసాన్ని కలిగిస్తాయని ఎమ్మెల్యే కొండేటి చిట్టిబాబు అన్నారు. సోమవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఆడుదాం ఆంధ్రా కిట్లను ఎమ్మెల్యే కొండేటి చిట్టిబాబు అందజేశారు. ఆయన మాట్లాడుతూ గ్రామంలోని యువత క్రీడలపై ఆసక్తి పెంచుకోవాలన్నారు. దేశానికి, రాష్ట్రానికి స్ఫూర్తిగా నిలవాలన్నారు. ఎంపీపీ మట్టపర్తి నాగవిజయలక్ష్మి, జెడ్పీటీసీ గన్నవరపు శ్రీనివాసరావు, ఎంపీడీఓ తాడి శ్రీవెంకటాచార్య పాల్గొన్నారు.

వైద్యం కోసం ఆర్థిక సాయం

మలికిపురం: గల్ఫ్ యువనేస్తం సేవా సమితి సేవలు అభినందనీయమని ఏ1 సేవా సమితి అధ్యక్షుడు చెల్లుబోయిన శ్రీనివాస్ అన్నారు. విశ్వేశ్వరాయపురం తోటమెరక ప్రాంతానికి చెందిన దొంగ వెంకటరమణకు వైద్యం కోసం రూ.20 వేల ఆర్థికసాయాన్ని సోమవారం అందజేశారు. ఆపదలో ఉన్నవారికి ఎంతో అండగా ఈ సంస్థ నిలబడిందని శ్రీనివాస్ పేర్కొన్నారు. సభ్యులు చెల్లుబోయిన హరికృష్ణ, చెల్లుబోయిన నాని, మనోజ్, సుబ్రహ్మణ్యం, సురేష్, ప్రసాద్, వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

రక్తదానం ప్రాణదానమే..

అంబాజీపేట: ఆపదలో ఉన్న వారికి రక్తదానం చేయడం వల్ల వారికి ప్రాణదానం చేసినట్టవుతుందని అంబాజీపేట స్వామి వివేకానంద యోగా ఆశ్రమ గురువు, ఆయుర్వేద ఫిజియోథెరపీ వైద్యుడు యోగా శ్రీనివాస్ అన్నారు. అమలాపురం ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న రోగుల కోసం సోమవారం ఆయన రక్తదానం చేయించారు. 16 మంది యువకులు రక్తదానం చేశారు.

పేదరిక నిర్మూలన ధ్యేయం

ఆలమూరు: దేశాభివృద్ధి, ప్రజా సంక్షేమం, పేదరిక నిర్మూలన ధ్యేయంగా కేంద్ర ప్రభుత్వం అనేక పథకాలు ప్రవేశ పెట్టిందని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పాలూరి సత్యానందం, నియోజక వర్గ కన్వీనర్ అయినవిల్లి సత్తిబాబు గౌడ్ తెలియజేశారు. సంధిపూడి, మడికి పంచాయతీ కార్యాలయాల వద్ద సోమవారం వికసిత్ భారత్ సంకల్ప యాత్ర జరిగింది. సర్పంచ్‌లు తోట భవాని, యు.లక్ష్మీ మౌనిక, ఎంపీటీసీ తోలేటి సంతోషి ఆధ్వర్యంలో నిర్వహించారు. పెదపళ్ల, చొప్పెల్ల పీహెచ్‌సీ వైద్యులు ఉచిత వైద్య శిబిరాలను ఏర్పాటు చేశారు.

విద్యార్థుల అపూర్వ కలయిక

ఆలమూరు: నర్సిపూడిలోని జెడ్పీ హైస్కూల్‌లో సోమవారం పూర్వ విద్యార్థుల సమ్మేళనం జరిగింది. 1998 బ్యాచ్‌కు చెందిన 78 మంది విద్యార్థులు కలుసుకున్నారు. దేశం నలుమూలల నుంచి హాజరై, పాత జ్ఞాపకాలను నెమరువేసుకున్నారు. నాటి గురువులు, సిబ్బందిని ఘనంగా సత్కరించారు.

మీ చిరునవ్వే.. నా ఆనందం

- నియోజకవర్గ ప్రజలతో ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ జగ్గిరెడ్డి
- రావులపాలెంలో భారీగా వన సమారాధన
- జగ్గిరెడ్డి నాయకత్వంలో జగనన్న వెంటే ఉంటామని ప్రజల వెల్లడి



రావులపాలెంలో వన సమారాధన పూజలో ప్రభుత్వ విప్ జగ్గిరెడ్డి

రావులపాలెం: ప్రజల చిరునవ్వులోనే తన సంతోషం ఉందని ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ చిర్ల జగ్గిరెడ్డి అన్నారు. రాష్ట్రంలో జగనన్న ప్రభుత్వం బడుగు, బలహీన వర్గాల పురోగతి లక్ష్యంగా పనిచేస్తోందని, అందుకు అనుగుణంగానే నియోజకవర్గంలో ఆయా వర్గాలు అన్ని విధాలుగా అభివృద్ధి సాధించేందుకు శ్రమిస్తున్నానని వివరించారు. కార్తికమాసం ఆఖరి సోమవారం సందర్భంగా ఎమ్మెల్యే చిర్ల జగ్గిరెడ్డి ఆధ్వర్యంలో స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల సమీపంలోని విశాల ప్రాంగణంలో భారీ ఎత్తున వన సమారాధనను నిర్వహించారు. కుల మతాలకతీతంగా కార్తిక వన సమారాధనలు జాతి సమైక్యతకు వేదికలుగా నిలుస్తాయన్నారు.

తొలుత ప్రాంగణ ముఖద్వారంలో ఏర్పాటుచేసిన లక్ష్మీసమేత మహావిష్ణువు చిత్రపటానికి, ఉసిరి మొక్కకు ఎమ్మెల్యే జగ్గిరెడ్డి ప్రత్యేక పూజలు జరిపించారు. ఆయన మాట్లాడుతూ కార్తికమాసంలో అందరినీ ఆహ్వానించి, వన సమారాధనలు నిర్వహించడం మంచి సంప్రదాయమన్నారు. ఇవి ఆధ్యాత్మిక వాతావరణాన్ని, మానసికోల్లాసంతో పాటు ప్రజల్లో ఐక్యత పెరగటానికి దోహదపడతాయన్నారు. ఆది నుంచి ప్రజాజీవితానికి అంకితమైన తమ కుటుంబాన్ని ఈ నియోజకవర్గంలో కులమతాలకతీతంగా అందరూ అభిమానిస్తూ, ఆదరిస్తున్నారని ఆనందం వ్యక్తం చేశారు. అందుకే అన్ని కులమతాల వారిని ఎప్పుడూ తన కుటుంబ సభ్యులుగా భావిస్తానన్నారు. తన ఆహ్వానాన్ని గౌరవించి, కార్యక్రమానికి హాజరైన వారందరికీ జగ్గిరెడ్డి కృతజ్ఞతలు తెలిపారు.

ఎమ్మెల్యే జగ్గిరెడ్డి నాయకత్వంలో సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి మద్దతుగా నిలుస్తామని ప్రజలు ముక్తకంఠంతో తీర్మానించారు. నియోజకవర్గంలో రాజకీయాలకతీతంగా అన్ని కులాలను ఆహ్వానించడంతో పాటు వన సమారాధన ప్రాంగణంలో ఆయా కులాల కోసం ప్రత్యేక ఫ్లెక్సీలు ఏర్పాటుచేశారు. నాలుగు మండలాల నుంచి తరలివచ్చిన ప్రజలకు ఇబ్బంది కలగకుండా సుమారు 30 కౌంటర్లు నెలకొల్పారు. 20 రకాలతో భోజనం ఏర్పాటు చేశారు. ఎమ్మెల్యే జగ్గిరెడ్డి ప్రతి కౌంటర్‌లో కొంతసేపు భోజనం వడ్డించారు. ఈ సందర్భంగా ఆర్కెస్ట్రా సంగీత విభావరి విశేషంగా అలరించింది. వన సమారాధన ముగుస్తున్న సమయంలో జగ్గిరెడ్డి ప్రజలతో కలిసి భోజనం చేశారు. అనంతరం లక్కీ డ్రాలో గెలిచిన మహిళలకు జగ్గిరెడ్డి బహుమతులు అందచేశారు. ఆర్‌డీఓ ఎం ముక్కంటి, రుడా చైర్మన్ మేడపాటి షర్మిలారెడ్డి పాల్గొన్నారు. ఇంకా కార్యక్రమంలో అముడ చైర్మన్ గొల్లపల్లి డేవిడ్‌రాజు, ఎంపీపీలు మార్గన గంగాధరరావు, తోరాటి లక్ష్మణరావు, జెడ్పీటీసీలు కుడుపూడి శ్రీనివాసరావు, గూడపాటి రమాదేవి, బోనం సాయిబాబు, మాజీ సభ్యుడు సాకా ప్రసన్నకుమార్, వాడపల్లి దేవస్థానం చైర్మన్ రుద్రరాజు రమేష్‌రాజు, రావులపాలెం ఉప సర్పంచ్ గొలుగూరి మునిరెడ్డి, ఎంపీటీసీ మాజీ సభ్యుడు కర్రి వీర్రెడ్డి, కొత్తపేట, ఆలమూరు, ఆత్రేయపురం మండలాల వైఎస్సార్ సీపీ అధ్యక్షులు ముత్యాల వీరభద్రరావు, తమ్మన శ్రీను, కనుమూరి శ్రీనివాస రాజు, ఆలమూరు ఏఎంసీ చైర్మన్ యనమదల నాగేశ్వరరావు, అవిడి సర్పంచ్ రెడ్డి చంటి, వానపల్లి దేవస్థానం చైర్మన్ కామిశెట్టి అమ్మన్న, రాష్ట్ర సేవాదళ్ కార్యదర్శి చల్లా ప్రభాకరరావు, నియోజకవర్గ పార్టీ నాయకులు ఎంఎస్ఆర్, రావులపాలెం చాంబర్ అధ్యక్షుడు కర్రి నాగిరెడ్డి, సీఆర్‌సీ సెక్రటరీ కర్రి అశోక్‌రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ దండు సుబ్రహ్మణ్య వర్మ, దండు సూరిబాబురాజు పాల్గొన్నారు.

పలివెలలో అఖండ దీపోత్సవం



పలివెలలో అఖండ దీపోత్సవాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే జగ్గిరెడ్డి దంపతులు

కొత్తపేట: కార్తికమాసం ఆఖరి సోమవారం సందర్భంగా పలివెల ఉమాకొప్పేశ్వరస్వామి క్షేత్రంలో దేదీప్యమానంగా అఖండ దీపోత్సవం జరపడం అభినందనీయమని ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ చిర్ల జగ్గిరెడ్డి అన్నారు. సోమవారం రాత్రి అఖండ దీపోత్సవాన్ని పురస్కరించుకుని జగ్గిరెడ్డి సతీసమేతంగా ఉమాకొప్పేశ్వరుని దర్శించుకున్నారు. ఉత్తర రాజగోపురం వద్ద జగ్గిరెడ్డి, లావణ్య దంపతులు శివలింగార్చన జరిపి, దీపాలు వెలిగించి అఖండ దీపోత్సవాన్ని ప్రారంభించారు. అనంతరం రోటరీ క్లబ్ మాజీ అధ్యక్షుడు తోట వెంకటేశ్వరరావు, పలువురు కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో అన్నసమారాధన జరిగింది. ఎంపీపీ మార్గన గంగాధరరావు, మండల అధ్యక్షుడు ముత్యాల వీరభద్రరావు, దేవస్థానం చైర్మన్ భమిడిపాటి దుర్గాలక్ష్మీనారాయణ, ఈఓ నడింపల్లి ప్రసాదరాజు పాల్గొన్నారు.

క్రీడలను ప్రోత్సహించేందుకే 'ఆడుదాం ఆంధ్రా'

అముడ చైర్మన్ డేవిడ్‌రాజు, ఎంపీపీ గంగాధరరావు



కొత్తపేటలో స్పోర్ట్స్ కిట్లు పంపిణీ చేస్తున్న డేవిడ్‌రాజు, గంగాధరరావు

కొత్తపేట: యువతలో దాగి ఉన్న క్రీడా ప్రతిభను వెలికితీసి, ప్రోత్సహించేందుకే రాష్ట్ర ప్రభుత్వం ఆడుదాం ఆంధ్రా పోటీలకు శ్రీకారం చుట్టిందని అముడ చైర్మన్ గొల్లపల్లి డేవిడ్‌రాజు, ఎంపీపీ మార్గన గంగాధరరావు అన్నారు. సోమవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో కొత్తపేట, రావులపాలెం, ఆత్రేయపురం, ఆలమూరు, కపిలేశ్వరపురం మండలాల్లో గ్రామ సచివాలయాల స్పోర్ట్స్ వలంటీర్లకు శిక్షణ, కొత్తపేట మండలంలో గ్రామ కార్యదర్శులకు స్పోర్ట్స్ కిట్స్ పంపిణీ జరిగింది. ఎంపీడీఓ ఇ మహేశ్వరరావు అధ్యక్షత వహించారు. డేవిడ్‌రాజు మాట్లాడుతూ వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలలను కార్పొరేట్ స్థాయిలో అభివృద్ధి చేసిందన్నారు. యువతలో క్రీడా ప్రతిభను ప్రోత్సహించేందుకు నిర్వహించే ఈ పోటీలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఎంఈఓలు మట్టపర్తి హరిప్రసాద్, కె.లీలావతి, కార్యదర్శులు మంగిపూడి రాంబాబు, ఎస్ రెడ్డినాయుడు, పి.సత్తిబాబు, శాంతి తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమం కోసం మళ్లీ జగనే రావాలి



తూర్పుపాలెంలో పథకాల ఫ్లెక్సీని ఆవిష్కరించిన ఎమ్మెల్యే రాపాక వరప్రసాదరావు



ముక్కామలలో పార్టీ జెండాను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే చిట్టిబాబు



పెదపట్నంలంకలో వైఎస్సార్ సీపీ జెండా ఆవిష్కరణలో పాల్గొన్న పార్టీ నేతలు

- ఎమ్మెల్యే రాపాక వరప్రసాదరావు
- తూర్పుపాలెంలో రూ.31.50 కోట్లతో అభివృద్ధి

మలికిపురం: తూర్పుపాలెం గ్రామంలో గతంలో ఏ ప్రభుత్వం చేయని విధంగా వైఎస్సార్ సీపీ అధికారం చేపట్టాక రూ.31.50 కోట్లతో వివిధ అభివృద్ధి పనులు చేసినట్టు రాజోలు ఎమ్మెల్యే రాపాక వరప్రసాదరావు పేర్కొన్నారు. తూర్పుపాలెం గ్రామంలో సోమవారం 'వై ఏపీ నీడ్స్ జగన్' నిర్వహించారు. పార్టీ మండల అధ్యక్షుడు అడబాల వీర బ్రహ్మాజీరావు అధ్యక్షతన జరిగిన సభలో ఎమ్మెల్యే మాట్లాడారు. వచ్చే ఎన్నికల్లో ప్రతిపక్షాలు గల్లంతు కాక తప్పదన్నారు. మరో పార్టీ అధికారంలోకి వస్తే, ఇంతటి అభివృద్ధి, సంక్షేమం ఉండదని ప్రజలు పూర్తి స్థాయిలో విశ్వసిస్తున్నారన్నారు. అనంతరం వివిధ పథకాల ఫ్లెక్సీని ఆవిష్కరించారు. జెడ్పీటీసీ బల్ల ప్రసన్న కుమారి, జేఏసీ కన్వీనర్ చింతా రాజబాబు, గ్రామ శాఖ అధ్యక్షుడు ఆనందం రాంబాబు, సీసీఎఫ్ సొసైటీ చైర్మన్ నల్లి సత్యం, చేనేత సొసైటీ చైర్మన్ తాడిచర్ల కేశవరావు, అడబాల చినబాబు, రొక్కాల వెంకట్, ఎంపీడీఓ వీరాస్వామి నాయుడు, కార్యదర్శి ప్రసాద్ పాల్గొన్నారు.

సంక్షేమ పాలన కొనసాగాలంటే..

అంబాజీపేట: రాష్ట్రంలో సంక్షేమ పాలన కొనసాగాలంటే సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మరోసారి ముఖ్యమంత్రి కావాలని ఎమ్మెల్యే కొండేటి చిట్టిబాబు అన్నారు. ముక్కామలలో వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు వాసంశెట్టి చినబాబు ఆధ్వర్యంలో 'వై ఏపీ నీడ్స్ జగన్'ను సోమవారం నిర్వహించారు. అంతకుముందు సచివాలయంలో డిస్‌ప్లే బోర్డును, పార్టీ జెండాను ఆవిష్కరించారు. అనంతరం పథకాల అమలు తీరును ప్రజలకు వివరించి చర్చించారు. జేసీఎస్ మండల కన్వీనర్ దొమ్మేటి సత్యమోహన్, పార్టీ మండల ప్రధాన కార్యదర్శి నాగవరపు నాగరాజు, బండారు మల్లి, దేవరపల్లి చినబాలయోగి, ప్రశాంత్ పాల్గొన్నారు.



సఖినేటిపల్లి సచివాలయం-2 వద్ద బోర్డును ఆవిష్కరిస్తున్న నాయకులు

జగన్ సంక్షేమ పాలనకు ప్రజల జేజేలు

మామిడికుదురు: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అందిస్తున్న సంక్షేమ పాలనకు ప్రజలు జేజేలు పలుకుతున్నారని జెడ్పీటీసీ కొరెడ్డి అంజిబాబు పేర్కొన్నారు. 'వై ఏపీ నీడ్స్ జగన్' సోమవారం పెదపట్నంలంకలో జరిగింది. ఎన్నికల్లో ఇచ్చిన హామీలతో పాటు, ఇవ్వని హామీలను కూడా అమలు చేసిన ఘనత సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందన్నారు. ముందుగా వైఎస్సార్ సీపీ పతాకాన్ని ఆవిష్కరించారు. సమావేశంలో సర్పంచ్ సుందరనీడి చిన్ని, ఎంపీటీసీ కొమ్ముల జంగమయ్య, పార్టీ మండల అధ్యక్షుడు కొమ్ముల రాము, జేసీఎస్ కన్వీనర్ జక్కంపూడి వాసు, నాయకులు కొమ్ముల సూరిబాబు, రాయుడు ఆనంద్, జోగి రామకృష్ణ, మామిడిశెట్టి రాధామనోహర్, తులా గోపాలకృష్ణ, విప్పర్తి నాగేశ్వరరావు, ఆకుమర్తి శ్రీను, కొమ్ముల వీరబాబు పాల్గొన్నారు.

దేశానికి ఆదర్శంగా సంక్షేమ పథకాలు

సఖినేటిపల్లి: ఆంధ్రప్రదేశ్‌కు జగన్ ఎందుకు కావాలంటే.. కార్యక్రమాన్ని అధికారులు సఖినేటిపల్లి సచివాలయం-2 వద్ద సోమవారం నిర్వహించారు. ఎంపీపీ వీరా మల్లిబాబు, జెడ్పీటీసీ దొండపాటి అన్నపూర్ణ ముఖ్యఅతిథులుగా పాల్గొన్నారు. సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు దేశానికి ఆదర్శంగా ఉన్నాయన్నారు. గ్రామంలో వైఎస్సార్ సీపీ జెండాను పార్టీ మండల అధ్యక్షుడు కుసుమ చంద్రశేఖర్ ఆవిష్కరించారు. తొలుత పంచాయతీ వద్ద సంక్షేమ పథకాల బోర్డును ఆవిష్కరించారు. పరిషత్ కోఆప్షన్ సభ్యుడు బళ్ల నోబుల్ ప్రభాకర్, పార్టీ గ్రామ అధ్యక్షుడు నల్లి ప్రేమానందం, పెదపాటి నాగలక్ష్మి, తాడి సహదేవ్ పాల్గొన్నారు.

ఊడిమూడిలో రూ.21 కోట్లతో సంక్షేమాభివృద్ధి

పి.గన్నవరం: వివిధ సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనులకు ఊడిమూడి-1 గ్రామ సచివాలయం పరిధిలో ప్రభుత్వం ఇంతవరకూ రూ.21 కోట్లు ఖర్చు చేసిందని వైఎస్సార్ సీపీ నియోజకవర్గ బూత్ కమిటీల కన్వీనర్ కొండేటి వెంకటేశ్వరరావు తెలిపారు. సర్పంచ్ నూకపెయ్యి ప్రసన్నకుమార్ ఆధ్వర్యంలో సోమవారం గ్రామంలో ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలంటే.. కార్యక్రమం నిర్వహించారు. అభివృద్ధి పథకాల డిజిటల్ బోర్డును, పార్టీ పతాకాన్ని పార్టీ మండల అధ్యక్షుడు నక్కా వెంకటేశ్వరరావుతో కలిసి కొండేటి ఆవిష్కరించారు. పార్టీ నాయకులు సాధనాల రమేష్, కొల్లు రాంబాబు, కడలి వెర్రియ్య, చింతా శంకరం, దొమ్మేటి దుర్గారావు, తోలేటి బంగారునాయుడు, కోట ఏడుకొండలు, నేలపూడి గంగరాజు తదితరులు పాల్గొన్నారు.



ఊడిమూడిలో పథకాల బోర్డును ఆవిష్కరిస్తున్న పార్టీ నాయకులు

సంక్షేమాభివృద్ధే లక్ష్యంగా జగన్ పాలన

సఖినేటిపల్లి: రాష్ట్రంలో సంక్షేమాభివృద్ధే లక్ష్యంగా సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి ప్రభుత్వ పాలన సాగుతోందని రాజోలు ఎమ్మెల్యే రాపాక వరప్రసాదరావు అన్నారు. సోమవారం కేశవదాసుపాలెంలో ఆయన అధికారులు, వలంటీర్లు, సచివాలయ సిబ్బందితో కలిసి గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రతి గడపకు వెళ్లి సీఎం జగన్ పాలనలో ఆయా కుటుంబాలకు అందించిన సంక్షేమ ఫలాలు వివరించే బ్రోచర్లను ఎమ్మెల్యే అందజేశారు. సాంకేతిక కారణాల రీత్యా అర్హులకు పథకాలు అందకపోతే, వాటి పరిష్కారానికి అక్కడికక్కడే అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఎమ్మెల్యే రాపాక మాట్లాడుతూ వైఎస్సార్ సీపీ ప్రభుత్వ పాలనలో ఇంటింటా పండగ వాతావరణం నెలకొందన్నారు. జెడ్పీటీసీ దొండపాటి అన్నపూర్ణ, ఎంపీపీ వీరా మల్లిబాబు, గ్రామ శాఖ అధ్యక్షుడు యెనుముల చిట్టిబాబు, పార్టీ మండల వైస్ ప్రెసిడెంట్ పెదపాటి నాగలక్ష్మి, మహిళా అధ్యక్షురాలు మొల్లేటి మహేశ్వరి, యెనుముల సింహాచలం, సచివాలయ కన్వీనర్లు కొల్లాబత్తుల చిట్టిబాబు, గన్నాబత్తుల సత్యనారాయణ పాల్గొన్నారు.



కేశవదాసుపాలెంలో పథకాల బ్రోచర్ ఇస్తున్న ఎమ్మెల్యే రాపాక

జగనన్న గోరుముద్దతో విద్యార్థులకు పౌష్టికాహారం

అంబాజీపేట: ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు జగనన్న గోరుముద్దతో సంపూర్ణ పౌష్టికాహారాన్ని అందించేలా సీఎం వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి ప్రత్యేక చర్యలు తీసుకున్నారని ఎంపీపీ దొమ్మేటి వెంకటేశ్వరరావు అన్నారు. అంబాజీపేట నాగమల్లి చెట్టు వద్ద ఉన్న ప్రాథమిక పాఠశాలకు ప్రభుత్వం నూతనంగా జగనన్న గోరుముద్ద వంట సామగ్రిని మంజూరు చేసింది. సోమవారం ఎంఈఓ కె.వెంకటేశ్వరరావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఎంపీపీ వీటిని అందజేశారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ కార్పొరేట్ స్థాయికి మించి ప్రభుత్వ పాఠశాలలను అభివృద్ధి చేశామని వివరించారు. నాణ్యమైన విద్యతో పాటు పౌష్టికాహారం అందించడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నామన్నారు. ప్రతి విద్యార్థికి అందించే సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకుని శ్రద్ధగా చదువుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ మండల ప్రధాన కార్యదర్శి నాగవరపు నాగరాజు, నాయకులు మైలే ఆనందరావు, మట్టపర్తి హరి, దొమ్మేటి శ్రీనివాస్, కుడుపూడి సత్తిబాబు తదితరులు పాల్గొన్నారు.



అంబాజీపేటలో జగనన్న గోరుముద్ద వంట సామగ్రిని పంపిణీ చేస్తున్న ఎంపీపీ వెంకటేశ్వరరావు

సీఎం వైఎస్ జగన్‌తోనే రాష్ట్రాభివృద్ధి

అయినవిల్లి: సీఎం జగన్‌మోహన్‌రెడ్డితోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యమని ఎమ్మెల్యే కొండేటి చిట్టిబాబు అన్నారు. సోమవారం నేదునూరు పంచాయతీ కార్యాలయం వద్ద 'వై ఏపీ నీడ్స్ జగన్'ను నిర్వహించారు. సర్పంచ్ గుమ్మడి ప్రసాద్ అధ్యక్షత వహించారు. ఎమ్మెల్యే చిట్టిబాబు మాట్లాడుతూ గ్రామాల్లో సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చేసిన అభివృద్ధిని వివరించారు. మునుపెన్నడూ లేనివిధంగా పేదలకు సంక్షేమ పథకాలను అందజేశారన్నారు. ఈ సందర్భంగా గ్రామాభివృద్ధి పథకాల బోర్డును ఎమ్మెల్యే ఆవిష్కరించారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ గన్నవరపు శ్రీనివాసరావు, వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు కుడుపూడి విద్యాసాగర్, కనుమూరి సత్యనారాయణరాజు, కామన కృష్ణమూర్తి, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.



పథకాల డిస్‌ప్లే బోర్డును ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే కొండేటి చిట్టిబాబు

హరహర మహాదేవ.. పాహిమాం..

- ఆఖరి కార్తిక సోమవారం శివాలయాలు కిటకిట
- మార్మోగిన శివ నామస్మరణ
- పలివెల క్షేత్రం భక్తజన సంద్రం

కొత్తపేట: కార్తికమాసం, ఆఖరి సోమవారం సందర్భంగా శైవక్షేత్రాలు భక్తులతో కిటకిటలాడాయి. అన్ని శివాలయాల్లో అత్యధిక సంఖ్యలో భక్తులు ప్రత్యేక పూజలు, అభిషేకాలు జరిపించారు. పలివెల ఉమాకొప్పేశ్వరస్వామి క్షేత్రంలో ఆలయ మండపం, వెలుపల ప్రాంగణంలో స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. దేవస్థానం చైర్మన్ భమిడిపాటి దుర్గాలక్ష్మీనారాయణ పర్యవేక్షణలో, అధికారులు, సిబ్బంది, కొత్తపేట కాంతిభారతి విద్యాసంస్థల యాజమాన్యం, విద్యార్థులు సేవల్లో పాల్గొన్నారు. అఖండ దీపోత్సవం, అన్న సమారాధన సందర్భంగా భక్తులు పోటెత్తారు. భక్త బృందం ఆధ్వర్యంలో గ్రామస్తులు దీపాలను వెలిగించి, దీపోత్సవం జరిపారు.

భారీఎత్తున అన్న సమారాధన

కొత్తపేట హరిహర దేవాలయం ప్రాంగణంలోని రాజరాజేశ్వరీ సమేత రాజేశ్వరస్వామివారి ఆలయంలో కాపు యువత నాయకుడు సలాది రామమోహనరావు (చిన్ని) దంపతుల ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు, అభిషేకాలు, రాత్రి భారీఎత్తున అన్నసమారాధన జరిపారు. పలివెల ఉమా కొప్పేశ్వరస్వామి భక్తుల సహకారంతో భక్త బృందం సభ్యులు, రోటరీ క్లబ్ మాజీ అధ్యక్షుడు తోట వెంకటేశ్వరరావు, సభ్యుల ఆధ్వర్యంలో అన్న సమారాధన జరిగింది.



వాడపల్లిలో స్వామివారికి నిర్వహిస్తున్న అష్టోత్తర పూజలు

వైభవంగా ఆలయ వార్షికోత్సవం

వాడపాలెంలోని సంతోషిమాత ఆలయ వార్షికోత్సవాన్ని, కార్తిక అన్న సమారాధన కార్యక్రమాలు వైభవంగా జరిగాయి. వైఎస్సార్ సీపీ జిల్లా సభ్యుడు బండారు కృష్ణమూర్తి, సత్యమంగతాయారు (వైస్ ఎంపీపీ) దంపతులు, ఆలయ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో ఆలయ అర్చకులు సంతోషిమాత అమ్మవారికి అభిషేకాలు, ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్థానిక ఏనుగుల మహల్ గ్రామంలో భక్తాంజనేయ స్వామి వారి ఆలయంలో ఆ గ్రామానికి చెందిన వ్యాపారవేత్త తోరాటి శ్రీను ఆధ్వర్యంలో ఏకాహం, అన్నసమారాధన నిర్వహించారు. కొత్తపేట హరిహర దేవాలయం, వాడపాలెం, వానపల్లి, బిళ్లకుర్రు, మోడేకుర్రు, అవిడి, కండ్రిగ, గంటి గ్రామాల్లోని శివాలయాల్లో ప్రత్యేక పూజలు, అభిషేకాలు జరిగాయి.

గరుడేశ్వరునికి అభిషేకాలు

పి.గన్నవరం: పవిత్ర వైనతేయ, వశిష్ఠ నదీపాయల్లో భక్తులు పుణ్యస్నానాలు ఆచరించి, పరమేశ్వరునికి పూజలు చేశారు. శివాలయాలకు వెళ్లి అభిషేకాలు, పూజలు నిర్వహించారు. పి.గన్నవరంలోని గరుడేశ్వరాలయంలో అర్చక స్వామి పూజ్యం మార్తాండ నారాయణశర్మ ఆధ్వర్యంలో స్వామికి పూజలు చేశారు. బెల్లంపూడి, ముంగండ, ఆర్.ఏనుగుపల్లి, మొండెపులంక, మానేపల్లిలోని శివాలయాలకు పోటెత్తారు.



పలివెలలో ఉమాకొప్పేశ్వర స్వామివారికి అభిషేకం నిర్వహిస్తున్న అర్చకులు

భక్తులతో పోటెత్తిన శివాలయాలు

అంబాజీపేట: వ్యాఘ్రేశ్వరంలో వ్యాఘ్రేశ్వరునికి, మాచవరం కందుల మల్లేశ్వరస్వామి, కె.పెదపూడి, గంగలకుర్రు, గంగలకుర్రు అగ్రహారం, నందంపూడి, తొండవరం, వాకలగరువు, మొసలపల్లి, ముక్కామల, వక్కలంక, కముజువారి లంక, చిరతపూడి, ఇసుకపూడి, ఇరుసుమండ, పసుపల్లి గ్రామాల్లోని శివాలయాల్లో భక్తులు పోటెత్తారు.

కిటకిటలాడిన దేవాలయాలు

మామిడికుదురు: మామిడికుదురు, నగరం, పాశర్లపూడి, అప్పనపల్లి, బి.దొడ్డవరం, పెదపట్నంలంక, పాశర్లపూడిలంక, లూటుకుర్రు, ఆదుర్రు, మగటపల్లి, ఈదరాడ, పెదపట్నం, మొగలికుదురు తదితర గ్రామాల్లోని శివాలయాల్లో అభిషేకాలు చేయించుకున్నారు. మగటపల్లి శివాలయం వద్ద కార్తిక వన సమారాధన జరిగింది.

ఘనంగా అష్టోత్తర పూజలు

ఆత్రేయపురం: కోనసీమ తిరుపతిగా ఖ్యాతికెక్కిన వాడపల్లి శ్రీదేవి, భూదేవి సమేత వేంకటేశ్వర స్వామి ఆలయంలో అష్టోత్తర పూజా కార్యక్రమాలు ఘనంగా జరిగాయి. ఆలయ కమిటీ చైర్మన్ రుద్రరాజు రమేష్‌రాజు, ఆలయ ఈఓ ముదునూరి సత్యనారాయణరాజు ఏర్పాట్లను పర్యవేక్షించారు.

కమండలేశ్వరుని ఆలయానికి ఆర్‌ఓ అందజేత

ఆత్రేయపురం: ర్యాలి ఉమాకమండలేశ్వర స్వామి, జగన్మోహినీ కేశవస్వామి ఆలయం, ఆత్రేయపురంలో బాలత్రిపుర సుందరీ రాజరాజేశ్వరి స్వామి, వాడపల్లి అన్నపూర్ణ సమేత విశ్వేశ్వర స్వామితో పాటు మండలంలోని శివాలయాల్లో కార్తిక పూజలు, దీపాలంకరణ నిర్వహించారు. ర్యాలి ఆలయానికి రావులపాలేనికి చెందిన చావలి సూర్య సిరినరసింహ భరద్వాజ్ కుమార్, సత్య శివభాస్కర్ రూ.24 వేల విలువైన ఆర్‌ఓ ప్యూరిఫైర్ ఫ్రిడ్జ్ అందించారు.



పి.గన్నవరంలో గరుడేశ్వర స్వామికి చేస్తున్న క్షీరాభిషేకం

ఆలయాల్లో శివనామస్మరణ

రావులపాలెం: ఊబలంక సర్వమంగళ సమేత ఉమామహేశ్వర స్వామి, రావులపాలెం పార్వతీ రామలింగేశ్వరస్వామి, కొమరాజులంక ముమ్మిడివర్రుపాడు, వెదిరేశ్వరం, గోపాలపురం, ఈతకోట, రావులపాడులోనిశివాలయాల్లో పూజలు జరిపారు.

ఏకాదశ రుద్రులను దర్శించుకున్న భక్తులు

అంబాజీపేట: కార్తిక మాసాన్ని పురస్కరించుకుని రాష్ట్రంలోని నలుమూలలకు చెందిన భక్తులు ఏకాదశ రుద్రులను సోమవారం దర్శించుకున్నారు. రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల భక్తులు 40 ఆర్టీసీ ప్రత్యేక బస్సుల్లో అంబాజీపేటకు వచ్చారు.